క్లుప్తంగా

వృద్ధులకు పండ్లు పంపిణీ



సత్తెనపల్లి: పట్టణానికి ఎడ్యుకేట్ ది సొసైటీ సంస్థ 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు షేక్ అన్వార్ తన మిత్రులు, ఈటీఎస్ సైనికులతో కలిసి పట్టణంలోని ఆదరణ వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు అన్వార్ మాట్లాడుతూ వృద్ధాశ్రమానికి నిత్యావసరాలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల వలంటీర్లు అశోక్, నిఖిల్, సురేష్, భరత్ పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి కౌలు రైతు మృతి



పెదకూరపాడు: పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ కౌలు రైతు మృతి చెందిన ఘటన శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పెదకూరపాడు ఎస్ఐ వెంకట్రావు తెలిపిన వివరాలు... పెదకూరపాడు గ్రామానికి చెందిన బెల్లంకొండ రమేష్(40)కు ఉన్న 75 సెంట్ల భూమితో పాటు కౌలు చేస్తుంటాడు. ఈ ఖరీఫ్‌కు నాలుగు ఎకరాలు మిరప, ఎనిమిది ఎకరాలు పత్తి కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నారు. రెండేళ్లుగా వ్యవసాయంలో ఆశించిన మేరకు దిగుబడులు రాకపోవడంతో రూ.15 లక్షల వరకు అప్పు చేశాడు. ఈ నెల 9వ తేదీన సాయంత్రం ఇంటిలో ఎవ్వరు లేని సమయంలో గడ్డి మందు తాగాడు. నోటి నుంచి నురగ రావడంతో గమనించిన కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారు వెంటనే స్థానికంగా ప్రథమ చికిత్స అందించి మంగళగిరిలోని ఎన్ఆర్ఐకు తరలించారు. చికిత్స పొందుతూ ఈ తెల్లవారు జామున రమేష్ మృతి చెందాడు. భార్య రాధా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతుడికి దీప్తి, తేజ కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఏరియా వైద్యశాలకు పల్స్ ఆక్సీ మీటర్లు అందజేత

సత్తెనపల్లి: పట్టణంలోని ఏరియా వైద్యశాలకు వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో మిత్రుడు నరసరావుపేటకు చెందిన కిరణ్ సహకారంతో శనివారం రూ.10 వేల విలువ చేసే పల్స్ ఆక్సీ మీటర్స్ అందించారు. వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ బి.లక్ష్మణరావు మాట్లాడుతూ వైద్యశాల అభివృద్ధికి కొత్త రామకృష్ణ ఎంతో సహకారం అందించారని, ఎవ్వరు ఏ చిన్న అవసరమైన స్పందించి వైద్యశాల అభివృద్ధిలో తనవంతు ముద్ర వేసుకున్నారని అభినందించారు. కార్యక్రమంలో వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ, హెడ్ నర్స్ వెంకటేశ్వరమ్మ, బయో మెడికల్ ఇంజినీర్స్ చంద్ర, నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

మాదల(ముప్పాళ్ల): మండలంలోని మాదల గ్రామంలోని మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో అయ్యప్ప మాలధారులకు శనివారం అన్నదానం చేశారు. మొత్తం 41 రోజుల పాటు మాల ధరించిన దీక్షా స్వాములకు అందరికీ నిత్య కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు చెప్పారు. కార్యక్రమంలో ముప్పా శ్రీరాములు, గోగుల అంజిబాబు, కామేపల్లి సాంబశివరావు, కొనగల రామారావు, ఎస్.కె.మస్తాన్‌వలి పాల్గొన్నారు.

ఏపీటీయూసీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడుగా శ్రీనివాస్

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా ఏపీటీయూసీ ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కంభాల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా డీలర్ నాగేశ్వరరావు, కట్టా మంజుల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నరసరావుపేటలోని ఎస్.జి.కె.హోమ్ ఆవరణలో శనివారం జిల్లా ప్రథమ మహాసభ నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దీంతో ముగ్గురు స్థానం దక్కించుకున్నారు. పలువురు అభినందనలు తెలిపారు.

పంచారామాలకు ప్రత్యేక బస్సులు

19, 26, డిసెంబరు 3, 10 తేదీల్లో

నరసరావుపేట: కార్తీక మాసం పర్వదినాలలో డిపో నుంచి రాష్ట్రంలోని శైవక్షేత్రాలైన పంచారామాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి శనివారం పేర్కొన్నారు. పంచారామాలైన సామర్లకోట కొమరారామం, ద్రాక్షారామం భీమారామం, పాలకొల్లు క్షీరారామం, భీమవరం సోమారామం, అమరావతి అమరారామాలకు ఆదివారం రాత్రి 9గంటలకు బయలుదేరి సోమవారం ఐదు క్షేత్రాలను దర్శించుకొని తిరిగి డిపోకు ఒకరోజులో చేరుకునే విధంగా బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఈ బస్సులు ఈనెల 19, 26, డిసెంబరు 3, 10 తేదీల్లో డిపో నుంచి బయలుదేరుతాయన్నారు. .కావున ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భక్తులను కోరారు. అల్ట్రా డీలక్స్ బస్సు టికెట్ ధర ఒక్కొక్కరికి రూ.1300లుగా నిర్ణయించడమైనదన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 7382896041, 7382896038, 9959225428లను సంప్రదించాలని కోరారు.

అన్ని వర్గాలకు మేలు చేకూరాలంటే జగనే రావాలి

- మంత్రి అంబటి రాంబాబు
- గుడిపూడిలో 'వై ఏపీ నీడ్స్ జగన్'



గుడిపూడిలో పథకాలను వివరించి అభివాదం చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి అధికారంలోకి రావాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్'(ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నిర్మించిన ఆయన శనివారం ఉదయం గ్రామంలో పర్యటించారు. మంత్రి అంబటి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి అమలు చేయ లేదని పేర్కొన్నారు. ఈ నాలుగున్నర ఏళ్లలో సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు కళ్లలా భావించి పాలన సాగించారని కొనియాడారు. గతంలో చంద్రబాబు 600 వరకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను ముఖ్యంగా రైతులు, డ్వాక్రా మహిళలను ఏ విధంగా బురిడీ కొట్టించారో మననం చేసుకోవాలని గుర్తు చేశారు. నాలుగున్నరేళ్లలో జగన్ సర్కార్ అందించిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని, జరిగిన మేలును దృష్టిలో పెట్టుకొని రాబోయే ఎన్నికల్లో మరోసారి జగన్ సర్కార్ అధికారంలోకి తీసుకువచ్చేలా తీర్పును ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ బలోపేతమే లక్ష్యంగా చేసుకొని పని చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. గ్రామంలోని తట్టప్ప ఓటర్లతో మాట్లాడి రాష్ట్రానికి సీఎం జగన్ చేసిన మంచి పనులు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ సలహా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్లం విజయభాస్కర్‌రెడ్డి, పార్టీ నాయకులు బొంతు వెంకటరెడ్డి, కట్టా సాంబయ్య, చిలుక జైపాల్, దుగ్గెంపూడి వెంకటరెడ్డి, తొండపి తిరుపతయ్య, వడ్లాల రోశిరెడ్డి, మర్రి ఆదిలక్ష్మి, మర్రి పుల్లయ్య, చీదిపూడి బాపిరెడ్డి, గుంటూరు నతానియేలు, గుడిపూడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి అండగా ఉండండి

ముప్పాళ్ల: నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చూసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ చెప్పారు. మండల కేంద్రమైన ముప్పాళ్లలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా శనివారం రెండో రోజు గ్రామస్తులతో మాట్లాడారు. వారి ఇంటింటి సందర్శించి వారికి నాలుగున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరిస్తూ, రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు ముఖ్యమంత్రి కావాలో ప్రజలకు వివరించారు. ఆయనతో పాటుగా వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, నాయకులు ఎంపీపీ మండలి రామలింగారెడ్డి, సచివాలయ జేసీఎస్ కన్వీనర్ రెడెడ్డుల వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ సతీష్, హుస్సేన్, ఖాసిం, బుజ్జి, పీలా లక్ష్మయ్య పాల్గొన్నారు.



ముప్పాళ్లలో గ్రామస్తులతో మాట్లాడుతున్న నిమ్మకాయల రాజనారాయణ

అన్ని వర్గాలకు సంక్షేమ లబ్ధి

మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి



కండ్లకుంటలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి

నకరికల్లు: అన్ని వర్గాలకు సంక్షేమ పథకాల లబ్ధి చేకూరిందని మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని కండ్లకుంటలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి రాత్రి గ్రామంలో బస చేశారు. శనివారం మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డితో కలసి గ్రామంలో పర్యటించారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే బుక్‌లెట్లు, మా నమ్మకం నువ్వే జగన్ కరపత్రాలు ప్రజలకు అందజేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు. మాజీ ఎమ్మెల్యే యర్రం మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, ఫ్యామిలీ డాక్టర్, నాడు- నేడు, ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదలందరికీ ఇళ్లనిర్మాణం, అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, చేయూత, పెన్షన్ కానుక, యువతకు ఉద్యోగాలు తదితర పథకాలతో ప్రతివర్గానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో సంక్షేమ పాలన కొనసాగాలంటే అది ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యపడుతుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ 175/175 సీట్లు సాధించేలా ప్రజలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, హుస్సేన్‌వలి బాషా, మాజీ సొసైటీ అధ్యక్షుడు కంకనాలు కోటయ్య, ఉపసర్పంచ్ కంకనాలపాటి చంద్ర, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ లాల్‌బాషా, చట్టి అప్పయ్య, గాలి చంద్రయ్య, ఆట్తూరి పోలేష్ పాల్గొన్నారు.

సామాజిక చైతన్యంతో బస్సు యాత్ర విజయవంతం

కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నంబూరు

పెదకూరపాడు: సామాన్యుల ప్రభుత్వం తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలో సామాజిక చైతన్య వెల్లివిరిసింది. అమరావతిలో శుక్రవారం వైఎస్సార్ సీపీ నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం చేసిన సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. బస్సు యాత్రకు నియోజకవర్గంలో అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. యువత బైకులతో బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గత కొంత కాలం క్రితం అమరావతిలో భవిష్యత్ గ్యారెంటీ పేరుతో అమరావతిలో పర్యటించారు. ప్రజల నుంచి స్పందన లేదు. ఇతర నియోజకవర్గాల నుంచి ప్రత్యేక వాహనాలు కల్పించి తరలించిన బహిరంగ సభ విఫలమైంది. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రకు ఊహించనంత ప్రజానీకం రావడంపై టీడీపీలో చర్చ జరిగింది. నాలుగేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలు మరవలేదని టీడీపీ ముఖ్య నేతలే బహిరంగంగా చెబుతున్నారు.

ప్రజల మద్దతు..

సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం కావడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. ఊహించనంతగా నియోజకవర్గ నలుమూలల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. యాత్ర ను విజయవంతం చేసిన పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమం

- మంత్రి అంబటి రాంబాబు
- రెడ్డిగూడెం ఎస్సీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం



రెడ్డిగూడెం ఎస్సీ కాలనీలో సంక్షేమ కరపత్రాలను అందిస్తున్న రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు

రాజుపాలెం: అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని రెడ్డిగూడెం ఎస్సీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ముద్రించిన సంక్షేమ పుస్తకాలను ఆయన లబ్ధిదారులకు అందించారు. గత నాలుగేళ్లుగా అందిన సంక్షేమ పథకాల వివరాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అమా అమ్మ ఒడి అందిందా, చేయూత నగదు మీఖాతాలో జమ అవుతుందా, ఆసరా వస్తుందా, ఈ ప్రభుత్వంలో మీకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు, ప్రభుత్వం లబ్ధి అందించిన మీరు నమ్మిన ముఖ్యమంత్రికి అండగా నిలవాలని కోరారు. దేశ రాజకీయ చరిత్రలో ఏ నాయకుడు చేయలేని రీతిలో సంక్షేమ పరిపాలన సంస్కరణలను అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఎస్సీ కాలనీలో సందడి వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బాను లింగారెడ్డి, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, ఎంపీపీ తెలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, సర్పంచి జరీనాసాదుల్లా, జెడ్పీటీసీ సభ్యులు దొంతిరెడ్డి సునీతాశ్రీనివాసరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఎస్‌కే బాషా, చింతలపూడి సుభాని, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎస్‌కే జానీ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



మాదలలో అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం అందిస్తున్న ఆర్యవైశ్యసంఘం నాయకులు

మాదల(ముప్పాళ్ల): అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని సత్తెనపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్, సత్తెనపల్లి ఆర్యవైశ్య వలివేంద్ర సంఘం నాయకులు శనివారం ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బెల్లంకొండ సాంబశివరావు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అమృత శివప్రసాద్ చెప్పారు. రూ.2లక్షలను బాధిత కుటుంబ సభ్యులు పొట్టి శ్రీనివాసరావు, దిన్నాంరావులకు అందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య వలివేంద్ర సంఘం అధ్యక్షులు సింగిరి మధుసూదనరావు, సత్తెనపల్లి ఆ.వో.పా. అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు, గ్రామ ఉపసర్పంచి పైడా, వైఎస్సార్ సీపీ నాయకులు కానాల పుల్లారెడ్డి, మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, ఎంపీటీసీ గోగుల అంజిబాబు, సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, చిమటా శ్రీనివాసరావు, దమ్మాలపాటి బుజ్జి, ఆర్యవైశ్య సంఘం నాయకులు జవ్వాజి రామ్మోహనరావు, దేవతి సుబ్బారావు, కొత్త లక్ష్మయ్య, కొత్తూరి విశ్వేశ్వరరావు, మాద రమేష్, వేమా ప్రసాదు, రావిపాటి మల్లికార్జునరావు, పొట్టి మురళి, జమిలి రాధాకృష్ణమూర్తి, తొమ్మండ్రు సత్యనారాయణ, అన్నం వేణు, మల్లికార్జునరావు, రావికింది సుబ్బారావు పాల్గొన్నారు.

పెన్షనర్స్‌ను ఇబ్బంది పెడుతున్న లీజుదారుడు

- రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామారావు
- ఈ నెల 15న బిల్డింగ్ ఎదుట ధర్నాకు పిలుపు



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామారావు

సత్తెనపల్లి: పెన్షనర్స్ గదులు లీజుకు తీసుకొని ఖాళీ చేయకుండా లీజు దారుడు ఇబ్బందులు పెడుతున్నాడని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొద్దు రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం శనివారం నిర్వహించారు. రామారావు మాట్లాడుతూ పట్టణంలోని గాంధీ రోడ్డు లోని ప్రభుత్వ పెన్షనర్స్ కార్యాలయం కింద గదులను 2006 నుంచి 12 సంవత్సరాల వరకు అప్పటి కార్యవర్గం నెలకు రూ.500 అద్దె ఖరారు చేసి ఇవ్వాల సీతారామయ్యకు అగ్రిమెంట్ ద్వారా అద్దెకు ఇవ్వడం జరిగిందన్నారు. లీజు కాలం పూర్తికాకుండానే సీతారామయ్య మృతి చెందడంతో ఆయన భార్య లీలాను మరియు దేవుడు కుమారుడు మరో పదిళ్ల గదులను అద్దెకు ఇవ్వకూడని ఆంగీకరించిందన్నారు. దీంతో 2017 జనవరి ఒకటి నుంచి 2019 డిసెంబర్ 31 వరకు మూడు సంవత్సరాల కాలవ్యవధితో వ్యతిరేక సొదరుడైన జవ్వాజి సాంబశివరావుకు అదే అద్దెపై లీజు అగ్రిమెంట్ రాసుకొని తాము కోరిన వెంటనే, అద్దె చెల్లించని యెడల ఖాళీ చేసి ఇవ్వగలననే షరతులతో అగ్రిమెంట్ చేసుకొవడమైందన్నారు. లీజు కాలం పూర్తయిన తర్వాత పెన్షనర్స్ అనేక మంది వయోభారం చేత భవనంపై అంతస్తుకి మెట్లు ఎక్కలేని కారణం చేత ఇబ్బందులు పడుతున్నందున కింది గదులను ఖాళీ చేయమని సాంబశివరావును అభ్యర్థించామన్నారు. పలుమార్లు కోరినప్పటికీ కాలయాపన చేస్తూ ఖాళీ చేయకుండా తమని ఇబ్బందులు పెడుతున్నాడని ఆరోపించారు. అయినప్పటికీ ఖాళీ చేయకుండా తమ పట్ల అమర్యాదగా, గౌరవంగా ప్రవర్తిస్తూ గదులు ఖాళీ చేయకుండా ఇబ్బందులు పెడుతున్నాడన్నారు. ఈ విషయమై ప్రత్యక్ష కార్యాచరణలో భాగంగా ఈ నెల 15న బిల్డింగ్ ఎదుట ధర్నాకు కార్యవర్గం నిర్ణయించిందన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ బాధ్యులు రొంపిచర్ల పురుషోత్తం, జక్కుల లక్ష్మీనారాయణ, దుడికి మల్లేశ్వరరావు, పెద్దింటి వెంకటేశ్వర్లు, కోటగిరి పోతులూరయ్య, పొత్తూరి రామకోటయ్య, కేవీఆర్‌కే ప్రసాద్ పాల్గొన్నారు.

15న సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

క్రోసూరు: క్రోసూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఈనెల 15వ తేదీ ప్రారంభించనున్నట్లు ఏఎంసీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు హాజరవుతారని చెప్పారు. పత్తి మద్దతు ధర రూ.7020కు కొనుగోలు చేస్తుందని చైర్మన్ పేర్కొన్నారు.

అమరావతితో సినీనటుడు చంద్రమోహన్ అనుబంధం

అమరావతి: నటుడు చంద్రమోహన్ శనివారం మృతి చెందారు. దీంతో అమరావతితో ఆయనకు ఉన్న అనుబంధాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. విజయ బాపినీడు దర్శకత్వంలో అమరావతిలో రూపొందించిన నాకూ పెళ్ళాం కావాలి, జాలరుకట బిత్తరాలు పూర్తిగా అమరావతి, అమరావతి పరిసర ప్రాంతాలలో నిర్మించారు. సత్యకాహినాథ కిషత్వామ్మైన చంద్రమోహన్ అమరావతిలో ఉన్న సమయంలో వీలు చిక్కినప్పుడల్లా అమరేశ్వరుని దర్శనం చేసుకునే వారు. అలాగే అమరావతి అమరేశ్వరస్వామి అర్చకులతో కలిసి ముచ్చటించటం, రెండు సినిమాలకు కలిపి సుమారు మూడు నెలలపాటు చంద్రమోహన్ అమరావతిలోను ఉండటంతో అమరావతి గ్రామస్తులతో అనుబంధం ఏర్పడింది. అలాగే అమరావతి గ్రామంతోపాటు పరిసర మండల పరిధిలోని పలు గ్రామాలలో షూటింగ్ జరుగుతుంటే ఆ గ్రామాల గ్రామస్తులు కూడా తమ గ్రామంతో ఆయనకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు.

రాష్ట్ర స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ధూళిపాళ్ల విద్యార్థులు

సత్తెనపల్లి: రాష్ట్ర స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌కు సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. పల్నాడు జిల్లా స్థాయి జిల్లా కేంద్రం నరసరావుపేట మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 31వ జాతీయస్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ -2023లో పాల్గొని ధూళిపాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడో తరగతి విద్యార్థులు కె.భరత్ కుమార్, గనికపాటి నోవాహులు గైడ్ ఉపాధ్యాయుడు తాళ్ళూరి శ్రీనివాసరావు సహాయంతో ప్రాజెక్టు తయారు చేశారు. ఆహారంలో కల్తీ – దుష్పరిణా మాలు అనే ప్రాజెక్టు న్యాయనిర్ణేతలను ఆకట్టుకోవడం వలన రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. దీంతో డీఈఓ శామ్యూల్ ఆ విద్యార్థులను, గైడ్ ఉపాధ్యాయుడిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. ఇరువురు విద్యార్థులను, గైడ్ ఉపాధ్యాయుని పాఠశాల పూర్వ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.పెద్దన్నకుమార్, పాఠశాల కమిటీ చైర్మన్ జలసూత్రం ఆంజనేయులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక



వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్న మంత్రి అంబటి

రాజుపాలెం: రెడ్డిగూడెంకి చెందిన పలువురు టీడీపీ నాయకులు జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. శనివారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఎస్‌కే ఇస్మాయిల్, ఎస్‌కే షరీఫ్, సుబ్బిపల్లి జాన్‌సైదా, ఎస్‌కే ఖాదర్‌వలి చేరారు. వీరికి మంత్రి అంబటి రాంబాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

రోడ్డు విస్తరణలో ఇళ్లు నష్టపోకుండా చర్యలు తీసుకోండి



దొడ్లేరు గ్రామంలో బాధితులతో మాట్లాడుతున్న సీపీఎం ప్రతినిధి రవిబాబు

దొడ్లేరు(క్రోసూరు): అమరావతి నుంచి బెల్లంకొండ అడ్డరోడ్డు వరకు చేపట్టిన ఆర్‌అండ్‌బీ రోడ్డు విస్తరణ పనుల్లో దొడ్లేరులో ఇళ్లు నష్టపోకుండా ప్రత్యామ్నాయంగా బైపాస్ రోడ్డు నిర్మాణం చేయాలని సీపీఎం పల్నాడు జిల్లా కార్యవర్గసభ్యులు జి.రవిబాబు కోరారు. శనివారం దొడ్లేరు గ్రామంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు నష్టపోతున్న బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుల మాట్లాడుతూ కష్టపడి స్థలాలను కొనుగోలు చేసుకుని నిర్మించుకున్న ఇళ్లు రోడ్డు విస్తరణలో నష్టపోతున్నామనే బాధతో రాత్రి నిద్ర పట్టకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో సుమారు 58 అడుగుల వెడల్పుతో నిర్మిస్తున్న రోడ్డు మధ్యలో డివైడర్ ఇరువైపులా సైడ్ కాలువలు నిర్మిస్తున్నందున ఇరువైపులా సుమారు 30 నుంచి 40 వందల వరకు నష్టపోతారని తెలిపారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఉన్న పసనాబాద్ రోడ్డు నుండి బండి బాటగా ఉన్న అవులవారిపాలెం రోడ్డు కు కలపవచ్చునన్న బాధితుల ప్రతిపాదనను అధికారులు ఆలోచించాలన్నారు. రోడ్డు విస్తరణలో అధికారులు చట్ట ప్రకారం వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. అలాకాకుండా వ్యవహరించినట్లైతే ఆందోళన చేస్తామని తెలిపారు.

ఘనంగా మాసశివరాత్రి వేడుకలు



నకరికల్లు: మండలంలోని నర్సింగపాడులోని అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరాలయం, గంగా అన్నపూర్ణ సమేత మరకతలింగ చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో మాసశివ రాత్రి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆశ్వీజమాసం మాసశివరాత్రి పురస్కరించుకొని ఆయా ఆలయాల అర్చకులు కొమ్మవరపు పవన్‌కుమార్‌శర్మ, వమిడిమర్రు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విశేషపూజలు చేశారు. తొలుత స్వామివారికి విశేష ద్రవ్యములతో అభిషేకాలు చేశారు.

వైఎస్సార్ కంటి వెలుగు వృద్ధులకు వరం

ఎంపీపీ దాసరి చౌడేశ్వరి



వృద్ధురాలికి కళ్లజోడు పంపిణీ చేస్తున్న ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, డాక్టర్ కృష్ణారెడ్డి

రెంటచింతల: రాష్ట్రంలోని పేద వృద్ధులందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న వైఎస్సార్ కంటి వెలుగు ఒక వరమని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. మండల కేంద్రమైన రెంటచింతలలోని ప్రాథమిక వైద్యశాల పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన మూడో విడత వైఎస్సార్ కంటి వెలుగు పథకం భాగంగా శనివారం కళ్లజోళ్ల పంపిణీ చేశారు. ప్రభుత్వాసుపత్రి మెడికల్ ఆఫీసర్ నల్లా కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ దేశంలోనే వైద్యానికి భరోసా కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ కంటివెలుగు పథకం ద్వారా రాష్ట్రంలో 60 ఏళ్లు దాటిన అవ్వాతాతలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు అవసరమైతే శస్త్ర చికిత్సలు చేసి మందులను అందజేస్తున్నట్లు తెలిపారు. మెడికల్ ఆఫీసర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కంటి వెలుగు పథకం ఐదు దశల్లో ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. మొదటి రెండు దశల్లో విద్యార్థులకు అమలుచేసి 3, 4, 5 దశల్లో కమ్యూనిటీ బేస్ ఆధారంగా కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పరీక్షల్లో కంటి లోపం ఉన్నవారిని గుర్తించి చూపు ఉన్నటువంటి వైద్యశాలలు, అవసరమైతే శస్త్ర చికిత్సలు, మందులు, కళ్లజోళ్లు ఉచితంగా అందజేస్తున్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు మండలంలోని 1,476 మంది వృద్ధులైన అవ్వాతాతలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేసి కళ్లజోళ్లను, మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పీఎం ఓఓ నర్సింహారావు, సీహెచ్ఓ పూజల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీశైలానికి నూతన బస్సు సర్వీసు ప్రారంభం



వినుకొండ(నూజెండ్ల): గ్రామీణ ప్రాంతాల మీదుగా వినుకొండ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నూతనంగా ఏర్పాటు చేసిన బస్సు సర్వీసును, సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డీఎం కోటేశ్వరరావు నూజెండ్ల ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో వైఎస్సార్ టీయూ యూత్ అధ్యక్షుడు వెంకటరెడ్డిపల్లి గోవిందరెడ్డితో కలసి నూతన సర్వీసును ప్రారంభించారు. ఈ సర్వీసు 6 గంటలకు వినుకొండ నుంచి వెల్లటూరు, వెంకటరెడ్డి పల్లి, రావికొండ, పుట్లచెరువు, యర్రగొండపాలెం, కుంట, దోర్నాల మీదుగా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి 12 గంటలకు చేరుకుంటుందన్నారు. తిరిగి మధ్యాహ్నం శ్రీశైలం నుంచి 12.45కు బయలుదేరి రాత్రి 7 గంటలకు వినుకొండకు చేరుకుంటుందని చెప్పారు. ఆర్టీసీ కల్పిస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకొని, ఆర్టీసీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అన్న సుబ్బారావు, పులిపాటి రామారావు, రెడ్డి నగేష్, చింత ఆదిరెడ్డి, గ్రంధిశిల హనుమంతరావు, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.